కర్నూలు | నంద్యాల
వార్త
12 జూన్, 2024 బుధవారం పేజీలు 4

# నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారోత్సవ ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు

**- జిల్లా కలెక్టరు డా.జి.సృజన**



**కర్నూలు, జూన్ 11, ప్రభాతవార్త:** నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయనున్న సందర్భంగా జిల్లా నియోజకవర్గ కేంద్రాల్లో ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారోత్స వాన్ని ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు డా.జి సృజన పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఇతర మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్య క్రమం గన్నవరం వద్ద కేసరి పల్లిలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈకార్యక్ర మాన్ని జిల్లాలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలు వీక్షించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. బుధవారం ఉదయం 10 గంటల నుంచి ఈప్రత్యక్ష ప్రసార కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉదయం 11.27 గంటలకు ప్రమాణస్వీకారం చేయనున్నారు. దీని ్ని ప్రత్యక్షంగా తిలకించేం దుకు జిల్లా కేంద్రంలో అని ్నినియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాట్లు చేశారు. కర్నూలు జిల్లా కేంద్రంలోని సునయన ఆడిటోరియంలో, పత్తికొండ ఎంపిడిఓ కార్యా లయంలో, కోడుమూరు ఎంపిడిఓ కార్యాల యంలో, ఆధోని మున్సిపల్ కార్యాలయంలో, ఆలూరు ఎంపిడిఓ కార్యాలయంలో, మంత్రా లయం ఎంపిడిఓ కార్యాలయంలో, ఎమ్మి గనూరు మున్సిపల్ కార్యాలయంలో ముఖ్య మంత్రి ప్రమాణస్వీకారోత్స వ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలు, అధికారులు వీక్షించాలని కలెక్టరు విజ్ఞప్తి చేశారు.

# ప్రమాణ స్వీకార కార్యక్రమంలో.. నారా లోకేష్‌తో ఎంఎల్‌ఏ బుడ్డా

**: శ్రీశైలం నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విదాలుగా అండగా ఉంటా**
**: తరలివెళ్లిన శ్రీశైలం నియోజకవర్గ తెలుగు తమ్ములు**



**ఆత్మకూరు జూన్11,ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విదాలుగా టిడిపి ప్రభుత్వం ముందుటుందని ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి యువనేత తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి మంగళవారం గౌరవ ప్రదంగా ఆయనను కలిశారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారోత్స వ కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 161 అసెంబ్లీ స్థానాల నుంచి ఎంఎల్ఏ అభ్యర్థిగా అక్కడికి చేరుకున్నారు. విజయవాడలోని కన్వర్షన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన శాసన సభ్యుల సమావేశానికి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హజరైయ్యారు. అందులో బాగంగా శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డితో ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. నేడు జరిగే ప్రమాణస్వీకార మహోత్స వానికి శ్రీశైలం నియోజక వర్గం నుంచి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయ కులు యుగంధర్‌రెడ్డి, వెన్న శ్రీధర్‌రెడ్డి, మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు జట్టి వేణుగోపాల్ మహనంది, వెలుగోడు, బండి ఆత్మ కూరు మండలాల నాయకులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సప్తనదుల సంగమతీరంలో పెరుగుతున్న.. కృష్ణాజలాలు



**కొత్తపల్లి, జూన్11, ప్రభాతవార్త :** నైరుతి రుతుపవనాల రాకతో కురుస్తున్న వర్షాలకు సప్తనదుల సంగమతీరం సంగమేశ్వరం వద్ద ఎగువనుంచి శ్రీశైల జలాశయానికి స్వల్పంగా వరద రావడంతో నాలుగు అడుగుల మేర కృష్ణాజలాలు పెరిగాయి. వరదనీటితో పాటు నది జలాలలో గుర్రపుడెక్కల ఆకు వచ్చి చేరుతుంది. ఈ గుర్రపుడెక్కల ఆకు వలన సంగమేశ్వరుని దర్శనం కోసం వచ్చే భక్తుల మరబోట్లకు, మత్స్యకారుల మర బోట్లకు అటంకం ఏర్పడుతుంది. శ్రీశైలం జలాశయ పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 810 అడుగులకు చేరింది. ఈ నేపథ్యంలో సంగమేశ్వరంలోని భీమలింగం పూర్తిగా కృష్ణా నదిలో మునిగిపోయింది. శ్రీశైల జలాశయ నీటిమట్టం 840 అడుగులకు చేరితే సంగమేశ్వర గర్భాలయం పూర్తిగా కృష్ణా నదిలో మునిగిపోతుంది.

# మరమ్మతులకు నోచుకోని.. కల్వర్టులు..!

- కోతకు గురయిన నూతన తారురోడ్డు
- వృధా అవుతున్న ప్రభుత్వ నిధులు
- ప్రమాదాలకు గురవుతున్న ప్రయాణికులు
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పట్టించుకోని ఆర్అండ్‌బి అధికారులు





**మంత్రాలయం మండలం లోని వివిధ గ్రామాలకు వెళ్ళే రహదారులు ప్రమాదకరంగా మారాయి.ఇటీవల కురిసిన భారీవర్షాలకు రోడ్లకు వేసిన కల్వర్టులు కొట్టుకుపోయి మరమ్మతులకు గుర య్యాయి. నూతనంగా వేసిన తారురోడ్డు సైతం కొట్టుకు పోవడంతో ఆయాగ్రామాల ప్రజలు, ప్రయాణికులు ఈ రోడ్లపై ప్రయాణం చేయాడా నికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.**

**మంత్రాలయం జూన్ 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిలక లడోణ గ్రామంనుండి బూదూ రు మీదుగా వెళ్ళే ఆర్అండ్‌బి రహదారి ప్రమాదకరంగా మారింది. చిలకలడోణ గ్రామ సమీపంలో ఉన్న రోడ్డుపై ఉన్న కల్వర్టు భారీ వరా ్షనికి కొట్టుకుపోయి ప్రమాదకరంగా మారింది. మనిషిలోతు వరకు రోడ్డు పక ్కన గుంత ఏర్పడ దంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరగుతుందోనని ప్రయాణికులు భయాందోళనకు గురవుతు న్నారు. అదేవిధంగా బూదూరు గ్రామ సమీపంలో కూడా పెద్దకల్వర్టు వర ్షపు నీటికి కొట్టుకుపోయింది. ప్రతినిత్యం ఈ రోడ్డుద్వారా బూదూరు, వి.తిమ్మాపురం, వగరూరు, కంబ ళదిన్నె, జాలవాడి మీదుగా ఎమ్మిగనూరుకు అదేవిధంగా సూగూరు మీదుగా మాధవరం, రాయచూరు చేస్తుంటారు.

• వివరాలు 2లో



## శాసన సభ పక్ష సమావేశంలో.. పాల్గొన్న టీజీ భరత్



**కర్నూలు హాస్పిటల్, జూన్ 11, ప్రభాతవార్త:** విజయవాడలోని ఏ కనె ్వన్షన్ హాల్లో జరిగిన ఎన్డియే కూటమి శాసన సభాపక్ష సమావేశంలో కర్నూలు ఎమ్మెల్యే టీజీ భరత్ పాల్గొన్నారు. శాసన సభ పక్ష నేతతో పాటు సిఎం అభ్యర్థిగా ఏకగ్రీవంగా నారా చంద్రబాబు నాయుడుని ఎన్నుకున్నట్లు టీజీ భరత్ తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు వల్లే సాధ్యమవుతుందని తెలిపారు.

## శ్రీశైలం డ్యాంకు స్వల్ప నీటిచేరిక..



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్11, ప్రభాతవార్త** శ్రీశైలం డ్యాంకు ఎగవ పరివాహక ప్రాంతాల నుండి స్వల్ప నీటిచేరికలు వచ్చిచేరుతున్నాయి. ఈక్రమంలోనే సుంకేసుల నుండి మంగళవారంనాడు ఉదయం 6 గంటల సమమానికి కేవలం 3,684 క్యూసెక్కుల నీరు మాత్రమే శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతుంది. ఈక్రమంలోనే జలశయం నీటిమట్టం 809.70 అడుగులుగా ఉండగా నీటి నిల్వ సామర్థ్యం 34.1482 టియంసిలుగా నమొదు అయింది. జూరాల, హంద్రీ, నుండి ఎటువంటి నీటి ప్రవాహం రావడం లేదు. అదే విధంగా శ్రీశైలం కుడి, ఏడమ గట్టు రెండు జలవిద్యుత్ కేంద్రాల్లో ఎటువంటి విద్యుత్ ఉత్పత్తి జరగడం లేదు.

# కుండ పోత వర్షం.. ఉప్పొంగిన వాగులు వంకలు..!



**నంద్యాల, జూన్ 11, ప్రభాతవార్తప్రతినిది** నంద్యాల జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజులుగా ఎడ తెరపి లేకుండా కుండ పోత వర్షాలు కురుస్తున్నాయి. దీనితో పలుచోట్ల వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. గతవారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి దీనితో రైతులు ఎరువాకకు సమాయత్తము అవుతున్నారు. ముఖ్యంగా ఖరీఫ్‌లో సాగు చేసే పత్తి విత్తనాలు నాటేందుకు రైతులు ఉత్సాహమును కనబరుస్తున్నారు. ఈ వర్షాల దాటికి లోతట్టు ప్రాంతాలు మొత ్తం జలమం అయ్యాయి. పొలాల్లో ఎటుచూసిన వర్షపు నీరు కనిపిస్తు ్ది. దీనికి తోడు అన్ని ప్రాంతాల్లో వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహించడముతో ఆయా రహదారులకు వెళ్ల అర్టిసి బస్సులను రద్దు చేశారు. అందులో బాగంగా కోవెలకుంట్ల తిమ్మనాయుని పేట రహదారిలో వెళ్ల సర్వీసులను పూర్తిగా రద్దు చేశారు. అలాగే వల్లంపాడు, కమలపురి, కొండ సుంకేసల ఇతరసర్వీసులను ఆర్టిసి అదికారులు రద్దు చేశారు ఈ రహదారిలో పాలేరు కప్పలవాగు, నల్లవాగు, ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. దీనితో ఆర్టిసి అదికారులు ఈ సర్వీసులను రద్దు చేశారు.



























# నీట్ ఫలితాలపై సమగ్ర విచారణ జరిపించాలి : ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్

**కర్నూలు విద్య, జూన్ 11, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఏ) నిర్వహించిన నీట్ ఫలితాలపై సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ షాబిర్ బాష, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం సా ్థనిక కలెక్టరేట్ కార్యాలయంలో డిఆర్ఓ మధుసూధన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 67 మంది విద్యార్థులకు 720 మార్కులకు, 720 మార్కులు రావడం అందులో ఆ ఆరుగురు విద్యార్థులు హర్యానాలోని ఒకే సెంటర్‌కు సంబంధించిన వారు కావడం అనేక అనుమానాలు



కల్గిస్తున్నాయని తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దుచేయాలని దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు చెబుతున్నా కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వేలాది మందిప్రతిభ కలిగిన విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారన్నారు. జూన్ 14న రావాల్సిన నీట్ ఫలితాలు పదిరోజులు ముందుగానే జూన్ 4న హడావిడిగా విడుదల చేయడం గుజరాత్‌కు చెందిన కొందరు వ్యక్తులు పేపర్ లీకేజ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో నీట్ పరీక్షరాసిన విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర మానసిక ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. పేపర్ లీకెజిపై సిట్టింగ్ జడ్జీతో విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈవినతిపత్రం సమర్పించిన వారులో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ శరత్‌కుమార్, నగర నాయకులు అబి, కళ్యాణ్, అకిల్, హరిష్, సాయి తదితరులు ఉన్నారు.

## మరమ్మతులకు నోచుకోని.. కల్వర్టులు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** రాత్రి సమయంలో ఎక్కువగా ఈ రోడ్డుపై ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇదిలా ఉండగా సూగూరు గ్రామం నుండి బూదూరు, వి.తిమ్మా పురం, వగరూరు, జాలవాడి గ్రామం వరకు 20 కి.మీ రోడ్డు రూ.2.70 కోట్లతో ఎన్నికల సమయంలో అధికారులు ఆఘమేఘాల మీద వేశారు. అయితే కాంట్రాక్టర్ ఈ రోడ్డును నాణ్యతాలోపంతో నిర్మించడంతో ఇటీవల కురిసిన భారీ వరా ్షనికి రోడ్డుకోతకు గురయ్యింది.తద్వారా రూ.కోట్లాది ప్రభుత్వ నిధులు వృధా అవుతున్నాయి.అధికారులు కాంట్రాక్టర్ వద్దనుండి మామూళ్ళు తీసుకొని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ఈ రోడ్డుపై ప్రజలు ప్రయాణం చేయాలంటే భయపడుతున్నారు.కాబట్టి ఇప్పటికైనా ఆర్అండ్‌బి అధికారులు స్పందించి కల్వర్టులకు మరమ్మతులు చేయించి,కోతకు గురయిన తారురోడ్డును వేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.ఈ విషయంపై ఆర్అండ్‌బి ఏఈ సాయిసురేష్‌ను ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

## నిరుపేదలకు మిఠాయిలు పంపిణీ

**వెల్దుర్తి,జూన్11,ప్రభాతవార్త**

వెల్దుర్తి పట్టణంలోని నిరుపేదలకు హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఈశ్వరయ్య మంగళవారం మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నిరుపేదలు నివాసముంటున్న కాలనీకి ఈశ్వరయ్య,హరిసింహానాయుడుతో కలిసి తన కుమార్తె పుట్టినరోజు సందర్భంగా వారికి బిస్కెట్లు,చాక్లెట్లు పంపిణీ చేశారు.ఇలా ప్రతి ఒక్కరు తమ ఇంటి శుభకార్యంను పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు చేస్తే పేదల కడుపు నింపిన వారవుతారని హరిసింహానాయుడు అన్నారు.మానవసేవయే మాధవసేవ అని పురాణాల్లో ఉందని గుర్తుచేశారు.

## స్కానింగ్ సెంటర్లను సబ్ డిస్ట్రిక్ కమిటీ సభ్యులచే తనిఖీలు



**కర్నూలు హాస్పిటల్, జూన్ 11, ప్రభాతవార్త:** డివిజన్‌లో ఉన్నటువంటి స్కానింగ్ సెంటర్లను సబ్ డిస్ట్రిక్ కమిటీ సభ్యులచే అకస్మిక తనిఖీలు నిర్వహించాలని, అడపిల్లల ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కమిటీ తీర్మాణించింది. మంగళవారం డివిజనల్ అఫీసర్ కార్యాలయం నందు పిసి, పిఎన్‌డిటి సబ్ డిస్ట్రిక్ లెవెల్ కమిటీ సమావేశం ఆర్డీఓ శేషిరెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సబ్ డిస్ట్రిక్‌లో ఉండే స్కానింగ్ సెంటర్స్, కొత్త రిజిస్ట్రేషన్లు, రెన్యూవల్‌కు అప్లయిచేసుకున్న వాటిని ప్రొగ్రామ్ అఫీసర్స్ తనిఖీ చేసి వారి యొక్క పత్రాలు అన్నియు సరిగ్గా ఉన్నచో వాటి ఇనె ్స్పక్షన్ రిపోర్టును జిల్లాస్థాయి కమిటీకి తదుపరి ఆమోదం కొరకు సమర్పించబడునని తెలిపారు. గర్భస్థ లింగనిర్ధారణ గురించి ఏవర్వరికి మాటల రూపంలో గాని, చేతల రూపంలో గాని సైగల రూపంలో గాని చెప్పరాదని స్కానింగ్‌కు వచ్చునప్పుడు వారికి లింగ ఎంపిక నిర్ధారణ గురించి చెప ్పకూడదని అలా చెప్పిన యెడల పిసి అండ్ పిఎన్‌డిటి చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా నోడల్ అఫీసరు డా.వై నాగప్రసాద్ బాబు, గైనకాలజిస్టు డా.కిరణ్‌మయి, టూటౌన్ సబ్ ఇన్‌స్పెక్టర్ బిందు మాధవి, డెమో ప్రమీలాదేవి, ఎన్‌జిఓలు రాయపాటి శ్రీనివాసులు, మద్దిలేటి, హెచ్ఈఈఓ శ్రీనివాసులు, డిప్యూటి డెమో చంద్రశేఖర్‌రెడ్డి, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం వాయిదా

**కొత్తపల్లి,జూన్11,ప్రభాతవార్త :** నేడు జరగవలసిన మండల సర్వసభ్య సమావేశం తాత్కాలికంగా వాయిదా వేసినట్లు ఎంపీడీఓ జవహర్‌బాబు మంగళవారం ప్రకటనలో తెలిపారు.నేడు ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా చ ంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా నేడు జరిగే సమావేశం వాయిదా వేయాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చాయన్నారు.ఈ సమావేశాన్ని ఈ నేల 14 వతేదిన శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశానికి మండలంలోని అందరూ ఆధికారులు,సర్పంచులు,ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు తప్పకుండా హాజరు కావాలని కొరారు.

## ఎపి ఐడి చైర్మన్ పదవికి కర్ర గిరిజ రాజీనామ

**కోవెలకుంట్ల, జూన్ 11,ప్రభాతవార్త**



ఎపి మైనరు ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పరేషన్ చైర్ పర్సన్ పదవికి కోవెలకుంట్లకు చెందిన కర్ర గిరిజ రాజీనామా చేశారు.2022 నుంచి అమె ఈ పదవిలో కొనసాగుతున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి పార్టి ఓటమి చెందడముతో అ పార్టి ద్వారా లబించిన ఎపి ఇరిగేషన్ చైర్మన్ పదవికి కర్ర గిరిజ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను ఫ్యాక్సు ద్వారా అశాఖ యండికి పంపారు

## వాల్మీకి విద్యార్థులకు వాల్మీకి మహర్షి ప్రతిభా పురస్కారాలు



**ఆదోనిటౌన్, జూన్11, ప్రభాతవార్త;** పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన వాల్మీకి సామాజికవర్గానికి చెందిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేస్తున్నట్లు వాల్మీకి ఉపాధ్యాయ, ఉద్యో సంఘం నాయకులు నరసయ్య, సత్యన్న, రమేష్‌నాయుడు, సుధాకర్‌బాబు, భీమరాజులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కర్నూలు జిల్లా వాల్మీకి ఉపాధ్యాయ మరియు ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో కర్నూలు జిల్లావ్యాప్తంగా ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, పురపాలక ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలల్లో గతేడాది పదో తరగతి చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన వాల్మీకి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈనెల 16వ తేదీన ఆదోని పట్టణంలోని శిల్పా సౌభాగ్యనగర్‌లోని జీఎస్ఆర్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో శ్రీ వాల్మీకి మహర్షి ప్రతిభా పురస్కారాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఈనెల 14వ తేదీలోగా తమ పేర్లను, మార్కుల జాబితా, కుల ధ్రువీకరణ పత్రాల ద్వారా 9491869398, 9640718346 నంబర్‌లకు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని సూచించారు.

## ముసలాయిచెరువులో ప్రారంభమైన టీటీడీ ధార్మిక కార్యక్రమాలు



**బేతంచెర్ల ,జూన్ 11, ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా సాహిత్యంలో రామ కథకు ఎంతో విశిష్టత ఉందని అటువంటి రామ కథను తెలుసుకుని జీవించుటకు ప్రయత్నిస్తే సమాజం శాంతి, సౌభాగ్యాలతో వర్ధిల్లుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం నందు హిందు ధర్మ ప్రచార పరిషత్ జిల్లా కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముసలాయిచెరువు గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో వివిధ ధార్మిక కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని శ్రీ రామాలయం నందు నాలుగు రోజులపాటు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా శ్రీమద్రామాయణం విశిష్టత గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో భగవద్గీత ప్రచారకులు మద్దయ్య స్వామి, సోమేశ్వరరెడ్డి, యలూరి వెంకటకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, సుంకులయ్య, లక్ష్మయ్య, సంజీవుడు, సుబ్బారెడ్డి, చిన్న పుల్లయ్య, రామేశ్వరరెడ్డి, సుబ్బరాయుడు, రాంపుల్లయ్య, వెంకటేశ్వరరెడ్డి, పెద్ద యల్లయ్య తదితరులు ఉన్నారు.

## రైతులకు పంటలు సమృద్ధిగా పండాలి



**ప్యాపిలి జూన్11ప్రభాతవార్త:** రైతులకు ఖరీఫ్‌సీజన్‌లో పంటలు సమృద్ధిగా పండాలని వ్యవసాయాధికారి రాజేష్ కోరారు. స్దానిక కార్యాలయంలో మంగళవారం రైతులకు సబ్సిడిపై వేరుశెనగ విత్తనాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన వేరుశెనగ విత్తనాలను సబ్సిడిపై అందిస్తున్నామని తెలిపారు. వ్యవసాయ సిబ్బంది సలహాలు, సూచనలు పాటించి అధిక దిగుబడులను సాధించాలని సూచించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను ప్రభుత్వం అందిస్తున్నదని స్పష ్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ ప్రోత్సహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి సంవత్సరం పంట సాయం కింద ఇరవై వేల రూపాయలను అందించే ప్రయత్నం చేస్తున్నదని పేర్కొన్నారు. అర్హులైన వారందరికి వ ్యవసాయ పథకాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్పిపి టి.శ్రీనివాసులు, గోల్ల రామ్మోహన్, కృష్ణమోహన్, కోదండరామయ్య, మధు, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గోన్నారు.

## విద్యాభివృద్ధికి బాటలు వేసిన ఎంఈఓ జానకిరామ్

: ఘన సన్మానం చేసిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు



**ఆత్మకూరు జూన్11,ప్రభాతవార్త:** విద్యాశాఖలో అంకిత బావంతో పనిచేసి విద్యాభివృద్ధికి అన్ని విదాలుగా కృషి చేసి పదవి విరమణ తీసుకున్న విద్యాశాఖ అధికారి జానకిరామ్ సేవలు మరవలేనివి అని ఎపిటిఎఫ్ నంద్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు కమతం శంకర్, జిల్లా సహాయ అధ్యక్షులు ఎంఎస్ ఉమ్మర్‌లు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎపిటిఎఫ్ డివిజన్ కార్యాలయంలో ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి జానకిరామ్‌ను శాలువలతో పూలమాలలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ విద్యాశాఖలో 34 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు ఆత్మకూరు ప్రాంతంలో విద్యా రంగంలో వివిద హోదాలలో అంఖిత బావంతో నిబద్దతతో పనిచేసిన జానకి రామ్ సేవలను కొనియడారు. 24ఏళ్ళ పాటు గణిత ఉపాధ్యాయులుగా పనిచేసి ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దారని గుర్తు చేశారు. ప్రతి ప్రభుత్వ ఉదో ్యగికి తప్పని సరిగ్గా పదవి విరమణ ఉంటుందని వివరించారు. మండల విద్యాశాఖ అధికారిగా పది సంత్సరాల పాటు మారుమూల ప్రాంతాలలో పనిచేసి విద్యాభివృద్ధికి ఎన్నలేని బాటలు వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్లు పెరుమళ్ల దాసు, ఎస్.అబ్దుల్, వాహిద్, జిల్లా నాయకులు జక్కం దాసు, ఆరీఫ్‌బాష, విదుభూషన్, టికే.సుబ్రమణ్యం, ఎం.రామాంజనేయులు, కూన వెంకటేశ్వర్లు, బాస్కర్, రవి, కేశవవరప్రసాద్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గోన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్ ,జూన్ 11, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని బేడ బుడగజంగాల కాలనీకి చెందిన అగస్త శ్యామ, నడిపి జమ్మక్కల కుమారుల కేశఖండనల కార ్యక్రమం మంగళవారం మండలంలోని టంగుటూరు గ్రామంలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం నందు నిర్వహించారు. వారి ఆహ్వానం మేరకు బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర ్పంచ్ బీసీ రాజారెడ్డి కేశఖండన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా బీసీ రాజారెడ్డి అక్కడికి చేరుకోగానే పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీ పెద్దమ్మ తల్లికి బీసీ రాజారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం బీసీ రాజారెడ్డి కేశఖండన కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

## ఎంపిడివోను కలిసిన బనగానపల్లె సీఐ గంటా సుబ్బారావు

– రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో భారీ తెరల ఏర్పాటు



**బనగానపల్లెరూరల్ ,జూన్ 11, ప్రభాతవార్త:** బనగానపల్లె ఎంపిడివో నాగరాజును బనగానపల్లె పట్టణ సీఐ గంటా సుబ్బారావు కలిసి ఎంపిడివో కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేయనున్న ఎల్ఈడీ స్క్రీన్‌ను పరిశీలించారు. అదే విధంగా ఇతర ఏర్పాట్ల గురించి ఎంపిడివోతో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఐ గంటా సుబ్బారావు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం పట్టణంలోని స్థానిక ఎంపిడివో కార్యాలయాన్ని సందర్శించడం జరిగిందన్నారు. బుధవారం మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయనున్న సందర్భంగా రాష్ట్ర వా ్యప్తంగా అన్ని మండలాల్లో గల ఎంపిడివో కార్యాలయాల ప్రాంగణాల్లో భారీ తెరలను ఏర్పాటుచేసి ప్రజలు వీక్షించే విధంగా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులు నిర్ణయించారన్నారు. కావునా లైవ్‌స్ట్రీమింగ్ విధానంలో తెరల పై ప్రదర్శించనున్నారన్నారు. నియోజకవర్గ కేంద్రంలో ఒక చోట ఎక్కువ మంది వీక్షించేలా తెరలు సిద్దం చేయాలని ఉన్నతాధికారులు సూచించినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు చేపట్టడం జరిగిందన్నారు. కావునా ఎంపిడివోను కలిసి కార్యక్రమం గురించిన ఏర్పాట్లను పర్యవేక్షించడం జరిగిందన్నారు.

## విద్యుత్ దీపాల అలంకరణలో ప్రభుత్వ కార్యాలయాలు



**నంద్యాల, జూన్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలైన తహాశీల్దార్, ఎండిఓ, మున్సిపల్ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు అదేశించారు. ఈమేరకు నంద్యాల మున్సిపల్ కార్యాలయాన్ని సోమవారం నుండి 12వ తేది బుధవారం సాయంత్రం వరకు మున్సిపల్ కార్యాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించినట్లు మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిన సందర్భంగా ఈమేరకు విద్యుత్ దీపాలతో అలంకరించాలని జిల్లా కలెక్టరు అదేశించినట్లు ఆయన తెలిపారు.

## ప్రభుత్వం మారింది విద్యార్థుల చిక్కీ రంగుమారింది..

– విద్యాకానుక పేరుకు బదులుగా...స్టూ ్డంట్ కిట్‌గా మార్పు



**నంద్యాల విద్య, జూన్ 11, ప్రభాతవార్త:** గత ప్రభుత్వం చేపట్టిన పలు పథకాలను కొనసాగిస్తునే వాటికి పేర్లను మార్పుచేస్తు రాష్ట్ర ఉన్నత విద్యాధికారులు అదేశాలు జారీచేశారు. ఈనెల 13న పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. గతంలో వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన విద్యాకానుక పేరును మారుస్తు సూ ్టడెంట్ కిట్‌ల్‌లుగా నమోదు చేయాలని రాష్ట్ర సమగ్ర శిక్ష ప్రాజెక్టు డైరెక్టరు శ్రీనివాసరావు ఉత్తర్వులు ఆరసినం.16021/10/2024 మేరకు మంగళవారం జారీచేశారు. అలాగే గతంలో జగనన్న ఫోటోతో ఉన్న చిక్కీలను కూడ పేరుమారుస్తు ఎటువంటి వ్యక్తిగత ఫోటోలు లేకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం లోగో పేరుతో చిక్కిలను ప్రభుత్వ పాఠశాలలకు పంపిణి చేశారు. గతంలో వైసీపీ ప్రభుత్వంలో జగనన్న ఫోటోతో విద్యార్థులకు చిక్కీలు ఇచ్చేవారు. ప్రభుత్వం మారడంతో ఆ చిక్కీలను విద్యార్థులకు ఇస్తునే నూతన లోగో పేరుతో చిక్కీలను అందజేశారు. స్టూడెంట్ కిట్‌లకు సంబంధించి 1 నుంచి 10వ తరగతి విద్యార్థుల వరకు పాఠ్యపుస్తకాలు, వర్కు బుక్కులు, ఒక జత బూట్లు, రెండు జతల సాక్షులు, రెండువైపుల నవారు కలిగిన బెల్టు, మూడు జతల యూనిఫాం క్లాత్‌తో పాటు రెండవ తరగతి వరకు చిన్నసైజు బ్యాగ్, మూడవ తరగతి నుంచి 5వ తరగతి వరకు మీడియం సైజు బ్యాగ్, 6 నుంచి 10 తరగతుల వరకు లార్జ్‌సైజ్ బ్యాగ్‌ను అందజేయాలని అదేశించారు. బాలురకు మూడు జతల యూనిఫాం క్లాత్, 6 నుంచి 10వ తరగతి బాలికలకు యూనిఫాం క్లాత్‌తో పాటు చున్నిని కూడ అందజేయనున్నారు. నోట్ పుస్తకాలను కూడ విద్యార్థులకు ఇవ్వడంతో పాటు 1, 2 తరగతులకు టిట్కోరియల్ డీక్షనరీ, 6, 7 తరగతులకు ఇంగ్లీషు, తెలుగు డిక్షనరీని విద్యార్థులకు అందజేయాలని రాష్ట్ర సమగ్ర శిక్షా డైరెక్టరు అదేశించారు. ప్రతి మండల విద్యాశాఖాధికారి, జిల్లా విద్యాశాఖాధికారి, డిప్యూటి డిఈఓలు ఈ నిబంధనలు పాటించాలని ఆయన అదేశించారు.

## మలేరియా వ్యాధిపై అవగాహన ర్యాలీ



**అవుకు, జూన్ 11, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని పిహెచ్‌సి వైదా ్యధికారి డా.వినోద్ కుమార్ అధ్వర్యంలో మంగళవారం మలేరియా వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం చేయవచ్చని ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండడంతో దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు వ్యాప్తి చెందుతాయని ఆయన తెలిపారు. ముఖ్యంగా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా డాక్టరు యమునా మాట్లాడుతూ ప్రతిశుక్రవారం డ్రై డే ఫ్రైడే పాటించడం వల్ల దోమలు వృద్ధి చెందకుండా తద్వారా దోమలు కుట్టకుండా నివారించవచ్చని ఆమె తెలిపారు. అదేవిధంగా డా.నవీన్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి ఇంటి పరిసరాలను చెత్తవేయకుండా అపాలని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో పిహెచ్ఎన్ మల్లెశ్వరీ, సూపర్ వైజర్లు వేణుగోపాల్ రాజు, దానమ్మ, వరలక్ష్మీ, ఎఎన్ఎంలు, సిహెచ్ఓలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## బీసీ గెలుపుతో గంగమ్మ మొక్కులు తీర్చుకున్న టిడిపి నాయకులు



**కొలిమిగుండ్ల, జూన్ 11, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండలం కోటపాడు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం ఎమ్మెల్యేగా బీసీ జనార్ధన్‌రెడ్డి గెలవడంతో గంగమ్మ తల్లికి మొక్కుబడి తీర్చుకున్నారు. టిడిపి కార్యకర్త గవిని అశ్వర్థ్ యాదవ్ ఆహ్వానం మేరకు కార్యక్రమానికి ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరారెడ్డి హాజరయి కార్యక్రమంలో పాల్గొని టిడిపి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈకార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్దికెర వార్డుసభ్యున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి



**వెల్దుర్తి,జూన్11,ప్రభాతవార్త :** మద్దికెర గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు నాగేష్‌ను మంగళవారం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి పరామర్శించారు. నాగేష్ కర్నూలు మెడికోవర్ వైద్యశాలలో బ్రెయిన్‌స్ట్రోక్‌తో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వైద్యశాలకు వెళ్లి వైద్యసేవలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు.ఏ సమస్య వచ్చిన తమకు తెలపాలని తమ వంతు సహాకారం అందిస్తామని వారికి ఆమె భరోసా ఇచ్చారు.

## ముగిసిన యోగ వేసవి శిక్షణ శిబిరం



**కర్నూలు హాస్పిటల్, జూన్ 11, ప్రభాతవార్త:** కర్నూలు నగర పాలక సంస్థ, జిల్లా క్రీడల అధికారుల సంస్థ అధ్వర ్యంలో గత నెల రోజుల పాటు నిర్వహించిన వేసవి యోగ శిక్షణ మంగళవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి జాతీయ యోగ సంఘం కార్యవర్గ సభ్యులు శ్రీదర్‌రెడ్డి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రమం తప్పకుండా విద్యార్థులు యోగా సాధన చేస్తే ఒత్తిడి జయించి చదువులో మంచిగా రాణిస్తారన్నారు. అనంతరం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ శెట్టి, యోగ శిక్షకులు మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## టంగుటూరు శీనయ్యకు అభినందనల వెల్లువ



**బనగానపల్లెరూరల్ ,జూన్ 11, ప్రభాతవార్త:** ఇటీవలే వెలువడి సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీసీ జనార్దన్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిచి విజయఢంకా మోగించారు. ఇందులో భాగంగానే మంగళ వారం బోయిన్‌చెరువుపల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరు శీనయ్యను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లాయర్ నాగేంద్రారెడ్డి, బత్తుల భాస్కర్‌రెడ్డి, టీచర్ నాగరాజు, యనకండ్ల ఖాదర్, ఆర్.సి.నాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

# అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ ప్రవీణ్



**తుగ్గలి, జూన్ 11, ప్రభాతవార్త :** అంటువ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ ప్రతిమలు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన తుగ్గలిలో మలేరియా వ్యతిరేక మాసోత్సవంపై వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలతో ఆశా డే సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ జూన్ 1వ తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో మలేరియా వ్యతిరేక మాసోత్సవం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం వర్షాకాలం ప్రారంభమైందని అందువల్ల అంటువ్యాధులు ప్రజలకు సోకకుండ అంటువ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే గర్భవతులను క్రమ పద్దతిలో ఆసుపత్రికి తీసుకొచ్చి వారికి వైద్య పరీక్షలు చేయించే భాద్యత ఆశాలదేనన్నారు. గర్భవతులు రక్తహీనతకు గురికాకుండ ఉండేలా కాన్పు సమయంలో తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు అయ్యేవిధంగా చూడాలని ఆయన ఆశాకార్యకర్తలకు తెలిపారు. గర్భవతులు కాన్పు అయ్యేవరకు తమ సొంత కుటుంబ సభ్యులుగా భావించి వారి ఆరోగ్య స్థితిగతులను ఆశా కార్యకర్తలు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డెంటల్ డాక్టర్ కుల శేఖర్, సిహెచ్ఓ అన్నపూర్ణ, పిహెచ్ఎన్ సరస్వతమ్మ, సూపర్‌వైజర్లు వెంకట రమణయ్య, నాగమ్మ, ఫార్మాసిస్టు రమేష్, ల్యాబ్ టెక్నీషియన్ మౌలాలి, స్టాఫ్ నర్సులు మహేశ్వరి, రామ్, లక్ష్మి, రాజేశ్వరి, హెల్త్ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులను అరికట్టాలి



**ఆస్పరి, జూన్ 11, ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాల్లో విజృంభిస్తున్న డెంగ్యూ, మలేరియా విషజ్వరాల నుండి వైద్యఅధికారులు ప్రజలను కాపాడాలని మండల కార్యదర్శి విరుపాక్షి, పట్టణ కార్యదర్శి కృష్ణ మూర్తిలు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు రోజురోజుకు విజృంభిస్తున్నాయన్నారు. అలాగే గ్రామాల్లో మురికి కాలువలు నిండి దుర్వాసన వెదజల్లుతూ దోమలు ఎక్కువయ్యాయన్నారు. రాత్రి సమయంలో దోమలు కుట్టడం వలన విష జ్వరాలు వచ్చి నయం చేసుకోవడానికి ప్రైవేటు ఆసుపత్రులను ప్రజలు ఆశ్రయిస్తున్నారని ఆరోపించారు. మండలంలో దోమలను అరికట్టాలని ప్రభుత్వ ఆసుపత్రిలో 30పడకలు ఏర్పాటు చేయాలని సీజనల్(డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్) వ్యాధులు పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం మండల ప్రభుత్వ వైద్యాధికారిని ఎమ్మెస్ఓ దుర్గాభాయ్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆటో రంగన్న, రామాంజిని, రంగప్ప, రంగస్వామి, తిక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ, హెచ్‌ఎంల ఇంచార్జీల నియామకం

**నంద్యాల విద్య, జూన్ 11, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా పరిధిలోని వివిధ మండలాల్లోపనిచేస్తున్న ఎంఈఓలు, జిల్లా పరిషత్ హెచ్‌ఎంల పదవి వీరమణ సందర్భంగా ఇంచార్జీలుగా పలువురిని నియమిస్తు కడప విద్యాశాఖ రీజినల్ డైరెక్టరు వై రాఘవరెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు నంద్యాల జిల్లాలోని కోవెలకుంట్ల మండలం భీమునిపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పనిచేస్తున్న సుబ్బారెడ్డి ఈనెలాఖరుకు పదవి విరమణ కావడంతో అదేపాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీషు టీచర్‌గా ఉన్న వెంకటేశ్వర్లును ఇంచార్జీగా నియమించారు. కొలిమిగుండ్ల మండల జిల్లా పరిషత్ స్కూల్‌లో పనిచేస్తున్న బాలసుబ్బారెడ్డి స్థానంలో అదే పాఠశాలలో ఉన్న వుశేనయ్యను ఇంచార్జీగా, చాగలమర్రి మండలం చింతలచెరువు జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేస్తున్న ఎం వెంకటసుబ్బారెడ్డి స్థానంలో అదే పాఠశాలలో హిందీ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న బాషను ఇంచార్జీ హెచ్‌ఎంగా, ఉయ్యలవాడ మండలం బోడెమ్మనూరు జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎంగా చంద్రశేఖరయ్య స్థానంలో విప్ర నారాయణ ఆచారిని ఇంచార్జీ హెచ్‌ఎంగా, పాములపాడు మండలం లింగాల జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్‌ఎంగా ఉన్న శ్రీనివాసరెడ్డి స్థానంలో అదేపాఠశాలలో పనిచేస్తున్న శివశంకర్‌రెడ్డిని ఇంచార్జీ హెచ్‌ఎంగా నియమించారు. మహానంది మండలం మండల విద్యాశాఖాధికారి-2గా ఉన్న లింగన్న జూన్ నెలాఖరుకు పదవి విరమణ కాబోతుండడంతో ఆయన స్థానంలో ఎం తిమ్మాపురం జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్‌ఎంగా ఉన్న జి నారాయణను మహానంది మండల ఎంఈఓ-2గా నియమిస్తు ఆర్జేడి రాఘవరెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు ఈఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని జూలై 1 నుంచి ఇచ్చిన ఉత్తర్వుల మేరకు నియామకాలు చేపట్టాలని ఆయన అదేశించారు.

## పట్టణంలో పారిశుద్ధ్య పనులు



**పత్తికొండ, జూన్ 11, ప్రభాతవార్త :** పత్తికొండ పట్టణంలో ఈఓ నరసింహులు ఆదేశాల మేరకు కాలువల్లో పేరుకుపోయిన పూడిక ను పంచాయతీ సిబ్బంది తొలగించారు. పట్టణంలో వర్షపునీటితో నిండి ఉన్న కాలువలను పంచాయతీ సిబ్బంది కాకి మర్రిస్వామి, కొమ్ము రామాంజిలు తొలగించారు. అలాగే పట్టణంలోని బ్రాహ్మణవీధి ఆదోని రోడ్డులో ఉన్న పెద్దకాలువలో బిజెసి ద్వారా పూడికలు తీయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో వర్షం రావడంతో అనేక కాలనీలు కాలువలతో నిండిపారుతున్నాయని దీంతో గ్రామ పంచాయతీ ఈఓ నరసింహులు ఆదేశాల మేరకు కాలువలను యుద్ధ ప్రాతిపదికన శుభ్రపరచడం జరుగుతుందన్నారు.

## చినుకు పడితే రోడ్లపైనే వర్షపునీరు



**ఆస్పరి, జూన్ 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ములుగుందం గ్రామంలో సోమవారం రాత్రి కురిసిన చిన్నపాటి వర్షానికే గ్రామస్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా గ్రామంలో బిసి కాలనీలో డ్రైనేజీ, సిసిరోడ్లు లేకపోవడంతో చిన్నపాటి వర్షానికి వర్షపునీరు, మురుగునీరు ఇళ్లలోకి వస్తున్నాయని ఆ కాలనీవాసులు తెలిపారు. చిన్నపాటి వర్షానికే ఇలా ఉంటే ముందుముందు పెద్దపెద్ద వర్షాలు కురిస్తే ఇబ్బందులకు గురవ్వాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు. తమ కాలనీలో మురుగునీరు ఉంటే విషజ్వరాలు, డెంగ్యూ జ్వరాలు ప్రబలుతాయన్నారు. కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.

## స్వచ్ఛంధంగా సొసైటీ చైర్మన్, సిఈఓ పదవులకు రాజీనామా



**ఆస్పరి, జూన్ 11, ప్రభాతవార్త :** ఆస్పరి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, మండల సిఈఓగా విధులు నిర్వహిస్తున్న డి అశోక్‌లు స్వచ్ఛంధంగా తమ పదవులకు రాజీనామాలు చేశారు. వీరిద్దరు మంగళవారం కర్నూలు కెడిసిసి కార్యాలయంలో డిసిఓ రామాంజనేయులుకి రాజీనామా పత్రాలను సమర్పించారు. తాము అనివార్య కారణాల వల్ల సంఘం విధులకు హాజరు కాలేకపోతున్నామన్నారు. అందుకే తమ పదవులకు రాజీనామా పత్రాన్ని సంబంధిత అధికారికి అందచేసినట్లు వారు తెలిపారు. ఇంతకాలంగా తమకు సహకరించిన కెడిసిసి ఉద్యోగులకు, రైతులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. చిన్నహోతూరు బసవరాజు పాల్గొన్నారు.

## రైతులు పాస్‌బుక్, ఆధార్ జిరాక్స్ కాపీలను సొసైటిలో ఇవ్వాలి



**వెలుగోడు, జూన్ 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రైతులు అందరు తమ యొక్క పాస్‌బుక్, ఆధార్, పాన్‌కార్డు జిరాక్స్ కాపీలతో పాటు రెండు పోటోలను వెలుగోడు సహాకార సంఘం నందు అందజేయాలని సీఈఓ జంబులయ్య తెలిపారు. మంగళవారం ఆఆన విలేకర్లతో మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం వారు కంప్యూటరీకరణ చేయడం జరుగుతుందని, ఆన్‌లైన్‌లో సొసైటీకి సంభంధించిన రైతులకు సంభంధించిన ప్రోగ్రాములను అప్లోడు చేయడం జరగనుందని ఆయన తెలిపారు. కావున రైతులు జిరాక్స్ కాపీలను సొసైటిలో అందజేయలని సి.ఇ.ఓ తెలిపారు.

## నెల్లిబండలో మలేరియా కేసు నమోదు



**దేవనకొండ, జూన్ 11, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నెల్లిబండ గ్రామంలో ఒక వ్యక్తికి మలేరియా సోకినట్లు జిల్లా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ చంద్రశేఖర్, సబ్ యూనిట్ ఆఫీసర్ సాయిబాబాలు మంగళవారం తెలిపారు. మలేరియా సోకిన వ్యక్తి ఇంటి పరిసరాల చుట్టూ మరియు గ్రామంలో మలేరియా ముందు డిడిటిని పిచికారి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామంలో మలేరియా మాసోత్సవం సందర్భంగా గ్రామస్తులకు సీజనల్ వ్యాధి అయినటువంటి డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా, బోదకాలు, మెదడు వ్యాధి గూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ భాగ్యలక్ష్మి, సూపర్‌వైజర్ రంగస్వామి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ప్రమాణస్వీకారానికి తరలివెళ్లిన తెలుగుతమ్ముళ్లు



**పెద్దకడుబూరు, జూన్ 11, ప్రభాతవార్త :** టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు నేడు బుధవారం ఏపి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి, మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, సీనియర్ నేత బొగ్గుల ఏసేపు ఆద్వర్యంలో ఆయాగ్రామాల టిడిపి ముఖ్య నాయకులు మంగళవారం సాయంత్రం విజయవాడకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు ప్రమాణస్వీకారాన్ని చూసేందుకు కొన్ని కోట్ల మంది ఎదురుచూస్తున్నారని కొన్ని గంటల్లోనే ఆ కోరిక రాష్ట్ర ప్రజలకు తీరనుందన్నారు. టిడిపికి భారీ విజయం అందించిన రాష్ట్ర ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఐదేళ్లలో చంద్రబాబు హయాంలో రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధి కోసం పనిచేయండి

**:- బిసివై పార్టీ కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి ఎల్లార్తి అర్జున్**



**ఆలూరు, జూన్ 11, ప్రభాతవార్త :** జిల్లా అభివృద్ధి కోసం నాయకులు పనిచేయాలని బిసివై(బారత చైతన్య యువజన పార్టీ) కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి ఎల్లార్తి అర్జున్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ప్రమాణసీ ్వకారం చేసిన తర్వాత జరగబోయే మొదటి అసెంబ్లీ సమావేశం నుంచే కర్నూలు జిల్లాకు సంబంధించిన అభివృద్ధి పనులపై ఒక ప్రణాళిక తయారు చేసుకుని చట్టసభల్లో ఎమ్మెల్యేలు వినిపించాలని, ముఖ్యంగా రాయలసీమలో వున్నటువంటి ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజలకు సాగునీరు అందించాలని, అలాగే ఎక్కడ చూసినా తాగునీటి సమస్య ఉండడంతో అన్ని గ్రామాల్లో కూడా తాగునీటి సమస్య లేకుండ చేయాలని, మారుమూల ప్రాంతం, వెనుకబడిన ప్రాంతం ఆలూరు నియోజకవర్గం కాబట్టి పరిశ్రమలు, పెట్టుబడులు, విద్యా, వైద్యం, క్రీడాకారుల కోసం ఇండోర్ స్టేడియం, వేదావతి, నగరడోన రిజర్వాయర్ కొరకు నాయకులు కృషి చేసి ఎన్‌డిఏ కూటమి సహాయ, సహకారంతో ఆలూరు నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయాలన్నారు. పశ్చిమ ప్రాంతంలో వున్నటువంటి కర్నూలు జిల్లాను జిల్లాకు సంబంధించిన నియోజకవర్గాల్లో నారా లోకేష్ యువగళం పాదయాత్రలో అందరి కష్టాలు చూశారు కాబట్టి ఇక్కడ ఉన్న సమస్యలను మీరు ఎన్‌డిఏ కూటమి సహాయ, సహకారాలతో మన జిల్లా అభివృద్ధి కోసం కృషి చేయాలని బిసివై తరుపున కోరుకుంటున్నామన్నారు.

## నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారానికి బయలుదేరిన తెలుగు తమ్ముళ్లు..!



**ఆదోని, జూన్ 11, ప్రభాతవార్త :** ఆదోని నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆద్వర్యంలో విజయవాడ నందు కేసరపల్లి దగ్గర రేపు జరగబోయే నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకార కార్యక్రమ మహోత్సవానికి నియోజకవర్గం నాయుడు అన్న యువసైన్యం సీనియర్ నాయకులు వాల్మీకి ఓంకారప్ప, రాష్ట్ర తెదేపా బిసి కురువ సాధికారత కమిటీ సభ్యులు చాగి మల్లికార్జునరెడ్డి, కర్నూలు పార్లమెంట్ బిసి వాల్మీకి సాధికారత కమిటీ సభ్యులు రాఘవేంద్ర, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి, తెదేపా రాష్ట్ర బిసి యాదవ సాధికారిత కమిటీ సభ్యులు నాగరాజు యాదవ్, సాదాపురం ఇంచార్జ్ కరణం శేఖర్, జిల్లా తెలుగు యువత నాయకులు, జిల్లా యాదవ సంఘం సభ్యులు వీరారెడ్డి యాదవ్, తెలుగు యువత నాయకులు శ్రీరాములు వాల్మీకి, అలసందగుత్తి టిడిపి ముఖ్య నాయకులు సోము, రవి, మల్లికార్జున ఈశ్వర్, యువ నాయకులు శేఖర్, నాయకులు పెద్దసంఖ్యలో బయలుదేరారు.

## శనగల బసవన్న స్వామివారికి విశేష పూజలు



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్11, ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి (శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది. ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు న్విర్వహించడం జరిగింది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభా గ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజను జరిపించబడింది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్దజలంతో అభిషేకం నిర్వహించారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది. తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

## ఇంటింటికీ చైతన్యదీప్తిని వెలిగించండి



**మంత్రాలయం, జూన్ 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బలహీన వర్గాల అభ్యున్నతికి ఇంటింటికీ వెళ్ళి చైతన్యదీప్తిని వెలిగించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు కార్యకర్తలకు పిలుపుని చ్చారు. మంగళవారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అణగారిన వర్గాల అభివృద్ధికి నూతన ప్రభుత్వం కృషి చేయాలన్నారు. రాజకీయంలో గెలుపోటములు సహజమే అన్నారు. అయితే మండలంలోని కొన్ని గ్రామాల్లో గెలిచిన, ఓడిన నాయకులు దళితులు మాకు ఓట్లు వేయలేదని దౌర్జన్యం చేస్తున్నట్లు మా దృష్టికి తెలిసిందన్నారు. ఇలాంటి వ్యక్తులపై ఎస్‌సి, ఎస్‌టి కేసు నమోదు చేయాలన్నారు. అనంతరం కెవిపిఎస్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఈరన్న, ప్రధాన కార్యదర్శిగా అంజి, ఉపాధ్యక్ష, కార్యదర్శులుగా సురేష్, మారెప్ప, దేవసహాయం ,దేవదానం, నరసన్న సభ్యులుగా ప్రకాశం, అబ్రహం, ఇసాక్, అంజినయ్యలతో పాటు మరో పదిమందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన తుగ్గలి నాగేంద్ర



**తుగ్గలి, జూన్ 11, ప్రభాతవార్త :** టిడిపి అధినేత, కాబోయే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మంగళవారం ఆ పార్టీ కార్యనిర్వాహణ కార్యదర్శి, రాష్ట్ర శాలివాహన ఫెడరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర విజయవాడలోని టిడిపి పార్టీ కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు గెలుపునకు తాను ఎంతో కృషి చేశారని, అందుకు చంద్రబాబు తనను అభినందించారన్నారు. ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబుకు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని చంద్రబాబును కోరడం జరిగిందని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో తమను గెలిపించారని వారికి ఎల్లవేళల అందుబాటులో ఉంటూ సేవ చేయడమే లక్ష్యంగా పని చేయాలని చంద్రబాబు సూచించారన్నారు. నేడు జరగనున్న ప్రమాణ స్వీకార మహోత్సవానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తుగ్గలి నాగేంద్ర కోరారు.

## కుమార స్వామివారికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్11, ప్రభాతవార్త :** శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారం నాడు ఉదయం ఆలయ ప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి(కుమారస్వామి)వారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికా నక్షత్రం, షష్టి తిధి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడింది. కాగా కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోక కల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో అటుపోట్లు తోలగిపోయి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. ఈ అబిషేకానికి ముందుగా దేశం శాంతిసౌబాగ్యలతో విలసిల్లాలని, ప్రకృతివైపరిత్యాలు సంభవించ కుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, జనులకు ఆయారా రోగ్యాలు, అన్ని సామాజిక వర్గాలు ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజ జరిపి అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకం, సుబ్రహ్మణ్యఅష్టోత్తరము చేసిన అనంతరం సుబ్రహ్మణ్యస్తోత్రము పారాయణలు చేసారు. అదే విధంగా స్వామివారికి అభిషేకంతో పంచామృతాలతోనూ, వివిధ పళ్ల రసాలతోచేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## 2018 పంట నష్టపరిహారం నిధులు విడుదల చేయాలి



**జూపాడుబంగ్లా, జూన్ 11, ప్రభాతవార్త:** 2018 సంవత్సరంలో రాష్ట్రంలోని కర్నూలు జిల్లాలో విపరీతమైనటువంటి కరువు వచ్చిందని కేంద్ర కరువు పరిశీలన బృందం పర్యటించి 42 మండలాలను కరువుగా ప్రకటించి పంట నష్టపరిహారం రైతు అకౌంట్లో జమ చేయు సమయంలో 2019 అసెంబ్లీ ఎన్నికలు రావడంతో నిలిచి పోయాయని అధికారంలోకి వచ్చిన జగన్‌మోహాన్‌రెడ్డి అది టిడిపి కరువు మాకు సంబంధంలేదని రైతులను మోసం చేశాడని సిపిఐ (యం.యల్)లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు గాలి రవిరాజ్ విమర్శించారు. మంగళవారం స్తానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రాజేంద్రప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో నూతనంగ ఏర్పాటు అవుతున్న నారాచంద్రబాబునాయుడు ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు వెంటనే 2018లో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్11, ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)మంగళవారంనాడు మహదేవ్ కూచిపూడి నాట్యక్షేత్రం గుంటూరు వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ క్యాక్రమంలో శ్రీ విఘ్నరాజం భజే, వినాయకకౌత్వం, త్రినేత్రం, తదితర గీతాలకు హరిణీ, హేమ, వివిక్త, లాస్యం, దుర్గా, పావని తదితరులు నృత్య ప్రదర్శన చేసారు. ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## రాష్ట్ర మంత్రి వర్గంలో ఎమ్మెల్యే పార్థసారథికి చోటు కల్పించాలి



**ఆదోని రూరల్, జూన్ 11, ప్రభాతవార్త :** రాష్ట్ర మంత్రి వర్గంలో బిజెపి ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకికి చోటు కల్పించాలని బిజెపి ఎస్‌సి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి తోవి నాగార్జున, బిజెపి ఎస్‌సి మోర్చ ఉపాధ్యక్షులు వై రామకృష్ణలు అన్నారు. మంగళవారం పట్టణంలోని బిజెపి ఎస్‌సి మోర్చ నాయకులు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలోని ఆదోని నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన బిజెపి పార్టీ ఎమ్మెల్యే పార్థసారథికి రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు విన్నవిస్తున్నామన్నారు. జిల్లాలో చాలా వెనుకబడిన నియోజకవర్గం మన ఆదోని అని అలాంటి ఆదోనిని అభివృద్ధి పథంలో ముందుకు నడిపేలా మన ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి చొరవ తీసుకుంటారని విన్నవిస్తున్నామన్నారు. కావున మంత్రి వర్గంలో చోటు కల్పించి ఆదోని అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్‌సి మోర్చ జిల్లా కార్యదర్శి వద్దేమాన్ పరమేష్, ఆదోని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రవికుమార్ పాల్గొన్నారు.

## శ్రీ బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్11, ప్రభాతవార్త**



శ్రీగిరిక్షేత్రంలో లోక కల్యాణం కోసం దేవస్థానం మంగళవారంనాడు సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్ర స్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాల విశేషస్థానం ఉంది. క్షేత్రపాలకుడు పూజ లు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోశాలు, దుష్టగ్రహపీడలు తోలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభపలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, గందోధకం, పుష్పోదకం, శుద్దజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరిగింది.

